అనంతబాబు పిటిషన్‌పై విచారణ 16కు వాయిదా

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు.. జైల్లో తనకు ప్రత్యేక వసతులు, ఇంటి భోజనం కల్పించాలని వేసిన పిటిషన్‌పై మంగళవారం రాజమహేంద్రవరం కోర్టులో విచారణ జరిగింది. ఈ కేసుకు సంబంధించి తదుపరి వాదనలు వినేందుకు ఈ నెల 16కు న్యాయమూర్తి వాయిదా వేశారు. ● సాక్షులను బెదిరించిన కేసుకు సంబంధించి ఏ2, ఏ3 బెయిల్ పిటిషన్లపై వాదనలు ముగిశాయి. దీనిపై ఆదేశాలు ఇచ్చేందుకు 16కు కోర్టు వాయిదా వేసినట్లు ప్రత్యేక పీపీ ముప్పాళ్ల సుబ్బారావు తెలిపారు.

పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు : కలెక్టర్

కొవ్వూరు పట్టణం, తాళ్లపూడి, దేవరపల్లి, న్యూస్‌టుడే: పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేసేందుకు యంత్రాంగం శ్రద్ధ చూపుతోందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. ఎస్పీ డి.నరసింహ కిశోర్, పుష్కరాల ఉప కలెక్టర్ మనోజ్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ మేఘాస్వరూప్‌లతో కలసి కొవ్వూరు, తాళ్లపూడి, దేవరపల్లి మండలాల్లో మంగళవారం ఆమె పర్యటించారు. జాతీయ రహదారి దొమ్మేరు శివారున పార్కింగ్ సౌకర్యం కోసం ప్రైవేటు స్థలాన్ని చూశారు. దేవరపల్లిలో గ్రీన్‌ఫీల్డ్ రహదారి, టోల్‌గేట్, డైమండ్ జంక్షన్, తాళ్లపూడి మండలంలోని ప్రక్కిలంక, వేగేశ్వరపురం, కుమారదేవంలో గోదావరి రేవులను, పైడిమెట్ట గ్రామాన్ని పరిశీలించారు. రేవుల వద్ద పరిస్థితులు, లోతు, ప్రమాదాలపై స్థానిక మత్స్యకారులు, అక్కడి పెద్దలతో మాట్లాడారు. పుష్కర నగర్‌లకు అనువైన స్థలాలు, పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్‌కు అనుగుణంగా ప్రత్యామ్నాయ మార్గాలపై అధికార యంత్రాంగంతో చర్చించారు. పుష్కరాల నేపథ్యంలో జిల్లాలోని గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో పుణ్యస్నానాలు చేసేందుకు వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాల కల్పనతోపాటు భద్రత, వసతి ఇతర అంశాలపై దృష్టి సారిస్తున్నామన్నారు. ఎస్పీ మాట్లాడుతూ యాత్రికులు, భక్తుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్, అత్యవసర స్పందన బృందాలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, డ్రోన్ నిఘా, బందోబస్తు అంశాలపై ప్రణాళిక చేపడతామన్నారు. పుష్కర నగర్‌లకు అనువైన ప్రభుత్వ, ప్రైవేటు భూములను గుర్తించడం, రాకపోకలకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించామన్నారు. కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో కె.ఆనందరావు, డీఎస్పీ జి.దేవకుమార్, ర.భ, పంచాయతీరాజ్, జాతీయ రహదారులు, విద్యుత్తు, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొవ్వూరు జాతీయ రహదారి వద్ద మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ నరసింహ కిశోర్, అధికారులు

ఉప ముఖ్యమంత్రి పవన్‌ను పరామర్శించిన మంత్రి దుర్గేష్

నిడదవోలు: ఇటీవల కుడి భుజానికి శస్త్ర చికిత్స చేయించుకుని ముంబయిలోని ఆసుపత్రిలో కోలుకుంటున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను మంత్రి దుర్గేష్ మంగళవారం పరామర్శించారు. దుర్గేష్ మాట్లాడుతూ.. పవన్ వేగంగా కోలుకుంటున్నారని త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాక్షేత్రంలోకి వస్తారన్నారు. ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న సమయంలోనూ ప్రజాసేవ గురించి తపించడం ఆయన నిబద్ధతకు, అంకితభావానికి నిదర్శనమన్నారు. పవన్‌ను కలిసిన వారిలో తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఏపీ రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్ ఉన్నారు.

ముంబయిలో ఉప ముఖ్యమంత్రి పవన్‌తో మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే శ్రీనివాస్

నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడిగా నాగబాబు

కొవ్వూరు పట్టణం: నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్ష ఎన్నిక కొవ్వూరులో మంగళవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా చిట్టాబత్తుల నాగబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొవ్వూరు సంఘ అధ్యక్షుడు మేడూరి వీర్రాజు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరగ్గా ఎన్నికల కమిటీ సభ్యులుగా అందనాపల్లి సత్యనారాయణ, కొండేపాటి సత్యనారాయణ, తణుకు వెంకటేశ్వరరావు, బయ్యవరపు నాగేశ్వరరావు, ఏలేటి మల్లేశ్వరరావు, పేరూరి భాస్కరరావు హాజరయ్యారు.

ఐక్యతను చాటుతున్న నాయకులు

అత్యాధునిక పరికరంతో సమర్థంగా శస్త్రచికిత్సలు

రాజమహేంద్రవరం వైద్యం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని గౌతమ్ యూరాలజీ అండ్ కిడ్నీ సెంటర్‌లో అత్యాధునిక 160 వాట్స్ పొటెంట్ హోల్ మియమ్ హై పవర్ లేజర్ యంత్రాన్ని ప్రారంభించామని ఆసుపత్రి అధినేత డాక్టర్ సత్తి గౌతమ్‌రెడ్డి తెలిపారు. దీని ద్వారా కిడ్నీ, యూరేటర్, బ్లాడర్‌లో ఉండే క్లిష్టమైన రాళ్లతోపాటు ప్రొస్టేట్ గ్రంథి సమస్యలకు సమర్థంగా చికిత్స అందించవచ్చని పేర్కొన్నారు. మెడికవర్ ఆసుపత్రి (హైదరాబాద్) యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ ఏవీ రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరై యంత్రాన్ని ప్రారంభించారన్నారు. దీంతో శస్త్రచికిత్స చేస్తే తక్కువ రక్తస్రావం, క్యాథటర్ వినియోగించే సమయం, ఆసుపత్రిలో రోగి ఉండాల్సిన సమయం గణనీయంగా తగ్గుతాయన్నారు. అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు, సీనియర్ యూరాలజిస్టు టీవీ నారాయణరావు, వైద్యులు ప్రియాంకరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, సునీల్, బాంధవి దంపతులు, కృష్ణ, వంశీ, ఆసుపత్రి యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

లేజర్ యంత్రం ప్రారంభోత్సవంలో ఆసుపత్రి అధినేత డాక్టర్ గౌతమ్‌రెడ్డి, అనపర్తి మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి తదితరులు

రామవరంలో తీవ్ర ఉద్రిక్తత

- కూటమి, వైకాపా శ్రేణుల వాగ్వాదం, తోపులాట
- అటు ఎమ్మెల్యే, ఇటు మాజీ ఎమ్మెల్యేల రాక
- ఇరువర్గాలను అదుపు చేసిన పోలీసులు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి, వైకాపా శ్రేణుల మధ్య వాగ్వాదాలు, తోపులాటలతో మంగళవారం అనపర్తి మండలం రామవరంలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. ఈనెల 12న స్థానిక వైకాపా నాయకుడు సబ్బెళ్ల కృష్ణారెడ్డి, మరికొందరిపై, వారి ఇళ్లపై తెదేపా నాయకులు దాడి చేశారని ఆరోపిస్తూ వైకాపా మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి పరామర్శకు పిలుపునిచ్చారు. దాదాపు 150 మంది నాయకులు, కార్యకర్తలతో కలిసి రామవరం వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఆ సమయంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కూడా కృష్ణారెడ్డిని పరామర్శించి, దాడికి సంబంధించిన విషయాలు తెలుసుకునేందుకు బయలుదేరారు. నల్లమిల్లి రావడానికి వీల్లేదంటూ వైకాపా శ్రేణులు అడ్డుకోవడంతో వాతావరణం వేడెక్కింది. విషయం తెలుసుకున్న కూటమి నాయకులు రామవరం చేరుకున్నారు. ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. పోలీసులు చెదరగొట్టి పరిస్థితిని అదుపు చేశారు. మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఆయనతో సహా ఇతర వైకాపా శ్రేణులను పోలీసులు అదుపులోకి తీసుకుని కడియం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మాజీ ఎమ్మెల్యేపై కేసు నమోదు చేశారు.

ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, కూటమి నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న వైకాపా నాయకులు, మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డికి సర్ది చెబుతున్న పోలీసులు

వైకాపా విధ్వంసకర చర్యలకు నిదర్శనం

అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... వైకాపా విధ్వంసకర చర్యలకు ఈ ఘటనే నిదర్శనమన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకునేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. వైకాపా నాయకుల ఇళ్లపై దాడి జరిగిందంటూ కట్టుకథను అల్లి ప్రచారం చేస్తున్నారన్నారు. ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు లేకుండా, ఏ వైకాపా నాయకుడి శరీరంపై గాయాలు లేకుండానే తెదేపా నాయకులు దాడి చేశారంటూ ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సోమవారం సీఎం చంద్రబాబు పర్యటనకు అనపర్తి నుంచి కూటమి శ్రేణులు భారీ ర్యాలీగా వెళ్లారని, కార్యక్రమం విజయవంతమైందన్నారు. అది చూసి ఓర్వలేకనే నియోజకవర్గంలో దాడులు, అరాచకాలు జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. కృష్ణారెడ్డిని పరామర్శిస్తే నాటకం బయటపడుతుందనే భయంతోనే వైకాపా నాయకులు గొడవ సృష్టించారని.. నిజంగా దాడి జరిగితే పోలీసులతో విచారణ చేయించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

● మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ వైకాపా కార్యకర్తల ఇళ్లపై దాడులు చేసినవారిని వదిలేసి, బాధితులను పరామర్శించడానికి వెళ్లిన తనను అన్యాయంగా అరెస్టు చేశారన్నారు

క్షణికావేశంలో భార్యను కడతేర్చిన భర్త

- కొంతకాలంగా ఆస్తి వివాదాలు
- వడ్రంగి పనిచేసే పరికరంతో కొట్టడంతో మృతి

ధవళేశ్వరం: ఆస్తి తగాదాలు.. కుటుంబ గొడవల నేపథ్యంలో క్షణికావేశంతో కట్టుకున్న భార్యనే కడతేర్చాడో భర్త. ఈ అమానవీయ ఘటన మంగళవారం చోటు చేసుకుంది. దక్షిణ మండల డీఎస్పీ శివప్రియ తెలిపిన వివరాల మేరకు.. రాజమహేంద్రవరం గ్రామీణం శివారు రాజవోలు కోనేరు వీధికి చెందిన చింత వరప్రసాద్ స్థానికంగా వడ్రంగి పనిచేస్తూ జీవిస్తున్నారు. 2009లో అతని అక్క కుమార్తె అయిన నాగమణి(32)తో వివాహమైంది. వీరికి ఇద్దరు సంతానం. కుమార్తె 10వ తరగతి, కుమారుడు 7వ తరగతి చదువుతున్నారు. నాగమణి బాలాజీపేటలోని ఓ బిర్యానీ సెంటర్‌లో పనిచేస్తున్నారు. భర్త పనికి వెళ్లొద్దనిచెప్పడంతో ఆరు నెలలుగా ఇంటి వద్దే ఉంటున్నారు. కొన్ని నెలలుగా వీరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. నాగమణి పేరుమీద ఉన్న ఇంటిని తన పేరున రాయాలని వరప్రసాద్ గొడవపెడుతున్నాడు. ఇటీవల మనస్పర్థలు ఎక్కువ అవ్వడంతో మృతురాలి తల్లి కలుగజేసుకొని ఇంటిని మార్చేందుకు కొంతసమయం పడుతుందని సర్దిచెప్పారు. మంగళవారం మధ్యాహ్నం 2గంటలకు భర్త ఇంటికొచ్చేసరికి నాగమణి ఇంట్లో లేరు. మళ్లీ పనికి వెళ్లి సాయంత్రం 5 గంటలకు తిరిగొచ్చేసరికి భార్య ఉంది. ఎక్కడకు వెళ్లావని ప్రశ్నించగా బిర్యానీ సెంటర్‌లో పనికివెళ్లినట్లు బదులిచ్చారు. మానేయమని చెప్తే ఎందుకెళ్లావనడంతో వారి మధ్య తీవ్రస్థాయిలో గొడవ జరిగింది. క్షణికావేశంలో వడ్రంగి పనికి ఉపయోగించే బాడితతో భార్య తలపై కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందారు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు హత్య, గృహహింస సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. పథకం ప్రకారమే జరిగిందా అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నామని సీఐ గణేష్ తెలిపారు.

నాగమణి (పాతచిత్రం)

లారీ ఢీకొని కూలీ దుర్మరణం

వంతెనపై కూర్చుని ఉండగా ప్రమాదం

రాజానగరం: లారీ ఢీకొని ఒకరు మృతిచెందిన ఘటన రాజానగరం మండలంలో చోటు చేసుకుంది. సీఐ ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్ మంగళవారం తెలిపిన వివరాల మేరకు.. మల్లంపూడికి చెందిన ఎం.శ్రీనివాసు(44)కు భార్య, ఇద్దరు కుమారులు. కూలి చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. సోమవారం రాత్రి మల్లంపూడి నుంచి తుంగపాడు రహదారి మలుపులోని కల్వర్టు వంతెనపై కూర్చున్నారు. ఇదే సమయంలో ఓ లారీ ముక్కినాడ వైపు వెళ్లే క్రమంలో అతని కాళ్లను రాసుకుంటూ వెళ్లింది. 108 వాహనంలో జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

తాగునీటి ట్యాంకులో దూకి యువకుడి ఆత్మహత్య

రాజేంద్ర (పాత చిత్రం)

నల్లజర్ల: తాగునీటి ట్యాంకులో దూకి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఇది. నల్లజర్ల సీఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం పవర గ్రామానికి చెందిన తుమ్మలపల్లి రాజేంద్ర(22) తొమ్మిది నెలల క్రితం అయ్యప రంలోని త్రీఎఫ్ ఆయిల్‌పామ్ కర్మాగారంలో షిఫ్ట్ ఆపరేటర్‌గా చేరాడు. సోమవారం రాత్రి 10 గంటలకు విధులకు వచ్చిన రాజేంద్ర కనిపించకపోయే సరికి సహచరులు సీసీ కెమెరాల ఫుటేజీ పరిశీలించారు. మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు అతడు తాగునీటి ట్యాంక్‌లో దూకినట్లు గుర్తించి అధికారులకు తెలియచేశారు. కర్మాగారం హెచ్.ఆర్ శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ, ఎస్సై ఆంజనేయబాబు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడేపల్లిగూడెం మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)		ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):		15,000
పాతకాయ:	గండేరా	24,000
	గటగట	22,000
కొత్తకాయ:	గండేరా	23,000
	గటగట	21,000
నీటి కాయ (వెయ్యింటికి):		
పాత (ముక్కుడు) కాయ		15,000-15,500
కొత్త (పచ్చి) కాయ		15,000-16,000
కొబ్బరినూనె మార్కెట్: 15 కిలోలు		5,000
కిలో		350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	150-00
రిటైల్ లైవ్	177-00
డ్రెస్డ్	274-00
స్కిన్‌లెస్	310-00



బ్యాంక్ ఆఫ్ బరోడా, గోపాలపురం బ్రాంచి

గోపాలపురం, గోపాలపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి/స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) తో చదువుకొనవలసిన అనుబంధం IV ప్రకారం

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ (54 ఆఫ్ 2002) 2002 కింద దిగువ సంతకందారు **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారి అయినందున మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకొనవలసిన సెక్షన్ 13 (2) కింద లభించిన అధికారాలను వినియోగించుకొంటూ సదరు నోటీసు స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన మొత్తం **రూ.20,52,072/ + అన్ సర్వీస్‌డ్ ఇంట్రస్ట్ + వర్తించబడిన వడ్డీ మరియు ఇతర లీగల్ ఛార్జీలు (ఇరవై లక్షల యాభై రెండు వేల డబ్బై రెండు రూపాయలు + అన్ సర్వీస్‌డ్ ఇంట్రస్ట్ + వర్తించబడిన వడ్డీ మరియు ఇతర లీగల్ ఛార్జీలు)** వాటిపై కాంట్రాక్చువల్ రేటుతో తదుపరి వడ్డీ ప్లస్ చెల్లింపు జరిపే తేదీ వరకు కాస్ట్స్, ఛార్జెస్ మరియు వ్యయాలు కలిపి చెల్లించమని రుణగ్రహీత షేక్ బషీర్, తండ్రి: రాజాబంద్ షేక్ & శ్రీమతి షేక్ జానీచంద్ బాబా, తండ్రి: ప్రవ్షేక్ సాహెబ్ షేక్, 4-98 గోపాలపురం గ్రామం & మండలం, తూర్పుగోదావరి జిల్లా, పూర్వం పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిని కోరుతూ **తేది: 20-04-2026**న ఒక డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలమైనందున రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకొనవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) కింద తనకు లభించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని జులై 2026న స్వాధీనం చేసుకొన్నారని తెలపడమైనది. ముఖ్యంగా రుణగ్రహీత/ గ్యారంటర్‌ను తనఖాదారులను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా, సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఎటువంటి లావాదేవీ అయినా మొత్తం **రూ.20,52,072/- + అన్‌సర్వీస్డ్ ఇంట్రస్ట్ + వర్తించబడిన వడ్డీ మరియు ఇతర లీగల్ ఛార్జీలు (ఇరవై లక్షల యాభై రెండు వేల డబ్బై రెండు రూపాయలు + అన్ సర్వీస్డ్ ఇంట్రస్ట్ + వర్తించబడిన వడ్డీ)** మరియు ఇతర లీగల్ ఛార్జీలు 08-07-2026 నాటికి గలవి మరియు దీనిపై కాంట్రాక్చువల్ రేటుతో తదుపరి వడ్డీ ప్లస్ కాస్ట్స్, ఛార్జీస్ మరియు చెల్లింపు జరిపే తేదీవరకు వ్యయాలకు లోబడి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ఛార్జికి లోబడి ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటకు లభించే సమయంకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను గమనించమని రుణగ్రహీతను కోరడమైనది.

సెక్యూరిటీ అగ్రిమెంట్ సెక్యూరిటీల సంక్షిప్త వివరణలు

తనఖా పెట్టిన స్థిరాస్తుల వివరములు

తూర్పుగోదావరి జిల్లా, వేగేశ్వరపురం సబ్ రిజిస్ట్రీ, గోపాలపురం మండలం, వేళ్ళచింతలగూడెం గ్రామం నందు R.S.No.89/1 నందు 1421 1/2 చ॥గ॥ల స్థలం మరియు అందుగల భవనం యావత్తు హద్దులు: **తూర్పు:** తొండపు మాదవరెడ్డి మరియు ఇతరులకు చెందిన స్థలం; **దక్షిణం:** కూసం లక్ష్మి రాజేశ్వరి మరియు ఇతరులకు చెందిన స్థలం; **పడమర:** పంచాయతీ రోడ్డు; **ఉత్తరం:** R&B రోడ్డు.

B'షెడ్యూల్ ఆస్తి/అస్తులు: పూర్వపు పశ్చిమగోదావరి, ప్రస్తుతం తూర్పుగోదావరి, గోపాలపురం మండలం, వేళ్ళచింతలగూడెం గ్రామం (సమీప డోర్ నెం.2-54) నందు R.S.No.89/1 నందు 1421 1/2 చ॥గ॥ల నందు అవిభాజ్య అనిర్దేశిత వాటా 50 చ॥గ॥లుతో కూడిన "బ్రుందావనం" అపార్ట్‌మెంట్ నందు 1450 చ॥అ॥ల ఏరియాతో కూడిన 3వ ఫ్లోర్ నందు గల ఫ్లాట్ నెం.304.

హద్దులు: తూర్పు: ఉమ్మడి నిడవ; **దక్షిణం:** డక్ట్; **పడమర:** ఉమ్మడి నడవ; **ఉత్తరం:** ఖాళీ.

తేది: **08-07-2026.** సం/- **ఆథరైజ్డ్ ఆఫీసర్**

ప్రదేశం: **గోపాలపురం.** **చీఫ్ మేనేజర్ / ఆథరైజ్డ్ ఆఫీసర్**

అనంతబాబు పిటిషన్‌పై విచారణ 16కు వాయిదా

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయము : గాంధీ బొమ్మ దగ్గర, జాంపేట, రాజమహేంద్రవరం

స్వాధీనత ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ 54/2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8తో చదువబడే సెక్షన్ 13 క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన డిమాండ్ నోటీసు జారీ చేసి సదరు నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మరియు వారి పేర్లకు ఎదురుగా పేర్కొన్న మొత్తము చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీత మరియు హామీదారులను కోరియున్నారు. సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత మరియు హామీదారులు విఫలమైనందున సదరు రూల్స్ లోని రూల్ 8 తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తులను దిగువ సంతకందారు క్రింద తెలిపిన తేదీలలో స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలకు, హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

దిగువ ఆస్తులతో ఏ విధమైన వ్యవహారములు జరుపరాదనియు మరియు ఈ ఆస్తులకు సంబంధించిన ఏదైనా వ్యవహారములు జరిపిన ఎడల రుణగ్రహీత మరియు హామీదారుల నుండి **ది జాంపేట కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్** వారికి బకాయి ఉన్న మొత్తమును మరియు దానిపై తదుపరి వడ్డీకి బద్ధులై ఉంటారని ముఖ్యంగా రుణగ్రహీత మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

నోటీసు వివరాలు

వ. నెం.	రుణగ్రహీత / హామీదారుల పేర్లు	బ్యాంక్ కు తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు	డిమాండ్ నోటీసు తేది, స్వాధీనత తేది మరియు ఇతర వివరములు
	బ్రాంచ్ : జాంపేట		
1)	**ఋణగ్రహీత :** శ్రీ పసలపూడి మోషే, తండ్రి: అరవాలు (లేటు), డో.నెం. 1-125, పాత పేట, శ్రీ కృష్ణపట్నం, రాజానగరం మండలం. **హామీదారుడు :** శ్రీ పసలపూడి రాజేష్, తండ్రి: రాజు, డో.నెం. 1-125, పాత పేట, శ్రీ కృష్ణపట్నం, రాజానగరం మండలం	190 చ.గజాల విస్తీర్ణం గల స్థలం అందులోని శ్రీ పసలపూడి మోషే కు చెందిన నివాస గృహ భవనము, డో.నెం.1-153, శ్రీకృష్ణపట్నం, రాజానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, రిజిస్టర్డ్ దస్తావేజు నెం.815/2002, తేదీ:19-03-2002. మరియు సరిహద్దులు : తూర్పు: గాలి కృపానందం గారి స్థలం, పడమర: దారి మార్గము, ఉత్తరం: తూటే పనస రాముడు గారి ఇల్ల, దక్షిణం: కొత్తగుండు సూర్యప్రకాశరావు గారి స్థలం.	డిమాండ్ నోటిస్ తేది: **12-09-2025** స్వాధీనత తేది: **09-07-2026** బకాయి: ది.30-04-2025 నాటికి **రూ.4,92,843/-** డిమాండ్ చేసిన మొత్తము (మరియు తదుపరి వడ్డీ)
2)	**ఋణగ్రహీత: 1** శ్రీ సోము గాంధీ, తండ్రి: సూర్యారావు డో.నెం. 2-216, పంచాయతీ ఆఫీసు ఎదురుగా, కాతేరు, శ్రీరామ్ నగర్, రాజమండ్రి. **ఋణగ్రహీత: 2** శ్రీమతి సోము మంగ, భర్త : గాంధీ డో.నెం. 2-216, పంచాయతీ ఆఫీసు ఎదురుగా, కాతేరు, శ్రీరామ్ నగర్, రాజమండ్రి. **ఋణగ్రహీత: 3** శ్రీ సోము దుర్గాప్రసాద్ నాయుడు తండ్రి: గాంధీ, డో.నెం. 2-216, పంచాయతీ ఆఫీసు ఎదురుగా, కాతేరు, శ్రీరామ్ నగర్, రాజమండ్రి.	96.33 చ.గజాల విస్తీర్ణం గల స్థలం అందులోని శ్రీ సోము గాంధీ కు చెందిన నివాస గృహము, డో.నెం.122-2-322, పంచాయతీ ఆఫీసు దగ్గర, కాతేరు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, రిజిస్టర్డ్ దస్తావేజు నెం.1981/1996, తేదీ : 31-05-1996. మరియు సరిహద్దులు : తూర్పు : జాయింటు సందు, పడమర : చెరుకూరి రామతులసి గారి స్థలం, ఉత్తరం : రోడ్డు, దక్షిణం : బొతెన అప్పల